ప్రజాశక్తి

శనివారం 4 మే 2024 8 పేజీలు






గుంటూరు పల్నాడు

పేదల భవితను నిర్దేశించే ఎన్నికలు

టిడిపి గెలిస్తే సంక్షేమ పథకాలు ఉండవు : క్రోసూరులో సిఎం జగన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/ క్రోసూరు

గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపి ఓడించాలని సిఎం జగన్ పిలుపునిచ్చారు. శుక్రవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. క్రోసూరు సభ మధ్యాహ్నం 1 గంటకు జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జగన్ మాట్లాడుతూ పేదల కోసం ఎన్నో పథకాలు అమలు చేసి పరిపాలన వ్యవస్థను ప్రజల ముగింటకు తెచ్చామని చంద్రబాబు గెలిస్తే ఈ పథకాలన్నీ రద్దు చేయడంతోపాటు వాలంటీర్ల వ్యవస్థను తొలగిస్తారని అన్నారు. ఇవి జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదని, పేదలకు, చంద్రబాబు చేసే మోసాలకు మధ్య జరుగుతున్న యుద్ధమని చెప్పారు. ఈ ఎన్నికలు పేదవాడి భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. వైసిపికి ఓటేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబుకి ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎన్నో హామీలను విస్మరించి మోసం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. 2014లో రైతుల రుణాలను మాఫీచేస్తానని తొలి సంతకం చేసి దాన్ని నెరవేర్చకుండా మోసం చేయలేదా? అని ప్రశ్నించారు. పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తామని మహిళలను అన్యాయం చేశారన్నారు. పేదలకు మూడు సెంట్లు స్థలం, పక్కా గృహ నిర్మాణం చేస్తామని, అన్ని నగరాల్లో హైటెక్ సిటీలు నిర్మిస్తామని చెప్పారని,



సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

పెదకూరపాడులో ఐటి సెక్టార్ వచ్చిందా? అని ప్రశ్నించారు. 2014లో మాదిరిగానే మళ్లీ 2024లో టిడిపి, బిజెపి, జనసేన ముగ్గురూ జతకట్టి ప్రజలను మోసం చేయడానికి ముందుకొస్తున్నారని, ప్రజలకు మంచి జరగాలంటే బిజెపి, టిడిపి, జనసేన కూటమిని ఓడించా లని, వైసిపిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు దోచుకున్నా యని విమర్శిం చారు. చంద్రబాబు ఏళ్ల పరిపాలనలో చెప్పుకోదగ్గ పథకం ఒక్కటైనా ఉందా? అని అన్నారు. అమలుకు వీలుకాని హామీలతో చంద్రబాబు ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.అనిల్‌కుమార్, పెదకూరపాడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నంబూరు శంకరరావులను గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా సిఎంను గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య, సత్తెనపల్లి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థులు అంబటి రాంబాబు, నూరిఫాతిమా తదితరులు కలిశారు. జనసేన గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ సిఎం జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

8న తాడేపల్లికి సీతారాం ఏచూరి

బహిరంగ సభ జయప్రదానికి సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికల నేపథ్యంలో ఈనెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు తాడేపల్లిలో నిర్వహించే బహింరగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. స్తానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృత సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు అధ్యక్షత వహించగా కృష్ణయ్య మాట్లాడుతూ తాడేపల్లి సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రులను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి పార్టీలకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా సమస్య పట్టలేదని విమర్శించారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో టిడిపి జతకట్టడం దారుణమన్నారు. లోపాయిగారిగా వైసిపి బిజెపితో ఉందన్నారు. కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం, లౌకికతత్వం ఉండవని చెప్పారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయానికి కార్యకర్తలంతా కృషి చేయాల న్నారు. నియోజవర్గంలో అనేక వేలమంది ప్రభుత్వం భూముల్లో ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారి, వారికి పట్టాలివ్వాలని పోరాడేది సిపిఎం అని గుర్తు చేశారు. సమావేశంలో అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్-ఎస్.చెంగయ్య, వై.నేతాజీ, ఎన్.భావన్నా రాయణ, కె.నళినికాంత్ పాల్గొన్నారు.



పేదల ప్రతినిధులను చట్టసభలకు పంపించండి

సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు విజయం కోసం విస్తృతంగా ప్రచారం

5లో

పాము కాటుతో చిన్నారి దుర్మరణం

2లో

ఇంటివద్దే ఓటేసే ప్రక్రియ ప్రారంభం



గుంటూరులో ఇంట్లో ఓటు వేసిన వృద్ధురాలితో ఆర్ఓ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 73 శాతం హోం ఓటింగ్ శుక్రవారం పూర్తి చేసినట్లు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం చౌత్రా సెంటర్‌లో జరుగుతున్న హోం ఓటింగ్‌ను తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎలక్షన్ ఏజెంట్ల సమక్షంలో కమిషనర్, ఆర్ఓ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా హోం ఓటింగ్ విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేస్తున్నట్లు

2లో

పింఛను కోసం తోపులాట - వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి - మంగళగిరి

సామాజిక పింఛన్లు తీసుకోనే క్రమంలో మంగళగిరి పట్టణంలోని యూనియన్ బ్యాంకు వద్ద తోపులాట జరిగి వృద్ధురాలు కింద పడ్డంతో గాయాలయ్యాయి. పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద లబ్ధిదారులకు నిరీక్షణ శుక్రవారమూ తప్పలేదు. కొందరికి ఖాతాకు పింఛన్ జమకాలేదనే సమాచారంతో తీవ్ర నిరాశకు గురౌతున్నారు.



మంగళగిరిలోని యూనియన్ బ్యాంకు వద్ద తోపులాటలో కింద పడిపోయి విలపిస్తున్న వృద్ధురాలు

ఎన్నికల అక్రమాలపై సీ విజిల్ వేయండి

ఫిర్యాదులపై 100 నిముషాల్లో పరిష్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు భారత ఎన్నికల సంఘం తెచ్చిన 'సీ' విజిల్ యాప్‌ను బాధ్యత కలిగిన పౌరులందరూ ఉపయోగించవచ్చు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ యాప్ ద్వారా అధికార పార్టీలు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అక్రమాలపై ఫిర్యాదు చేయడానికి వీలుంది.

యాప్ ను ఇలా ఉపయోగించాలి..

పౌరులు ఎక్కడైనా తమ కళ్ల ముందు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని భావిస్తే ఆ దృశ్యాన్ని మొబైల్ ఫోన్ ద్వారా ఫొటో లేదా 2 నిమిషాలు ఉండేలా వీడియోను చిత్రీకరించాలి. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం బెదిరించడం, డబ్బు, మద్యం, వస్తువుల పంపిణీ, అనుమతి లేకుండా పోస్టర్లు వేయడం, రాజకీయ నాయకులు వ్యక్తి గత దూషణలు, రాత్రి 10గంటలు దాటినా ప్రచారం చేయడం వంటి ఘటనలు వీడియో లేదా ఫొటోలను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. యాప్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. ఎన్నికల అక్రమాల గురించి రెండు వాఖ్యలు కూడా రాసే అవకాశం ఉంటుంది. అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్ చేసి ఉంచాలి. ఇది వెంటనే జిల్లా కేంద్రంలోని ఎన్నికల కంటోల్ రూమ్‌కు చేరుతుంది. సంఘటన ఎక్కడ జరిగిందన్న విషయం తెలుస్తుంది. కాబట్టి ఆ ప్రాంతంలోని ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు సమాచారం వెళ్తుంది. వెంటనే వారు అక్కడికి చేరుకొని ఘటనపై కేసు నమోదు చేస్తారు. ఈ మొత్తం వివరాలను ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘం నేషనల్ గ్రీవెన్స్ పోర్టల్‌కు నివేదిస్తారు. వంద నిమిషాల్లో అధికారులు తీసుకున్న చర్యలను వివరిస్తూ అప్లోడ్ చేసిన వ్యక్తి ఫోన్‌కు సందేశం పంపిస్తారు. పౌరుడి వివరాలను సైతం ఎన్నికల కమిషన్ అత్యంత గోప్యంగా ఉంచుతుంది.





అన్నవరంలో ఎన్నికల ప్రచారంలో చేస్తున్న గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ఇళ్లు లేని నిరుపేదలకు నీడనిచ్చింది నాడు వైఎస్సార్, నేడు జగన్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివారెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇళ్లు లేని నిరుపేదలకు నీడనిచ్చింది నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆ తర్వాత వైసిపి అధినేత, ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచర్ల మండలంలోని అన్నవరం, మునమాక, ముత్తనపల్లి, సుబ్బయ్యపాలెం, కొనకంచివారిపాలెం, గోగులపాడులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా రాష్ట్రంలో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసి కొత్తగా ఊర్లు నిర్మిస్తున్నారన్నారు. సొంత ఇళ్లు లేని లక్షల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. 5 ఏళ్లలో రూ కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. వైసిపిని ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఆర్ఎస్ఎస్ భావజాలం నుండి పుట్టిన కూటమి కుట్రను ఓటు అనే ఆయుధంతో ఎదుర్కొందామని పిలుపు నిచ్చారు. దేశంలో ముస్లింలపై, క్రైస్తవులపై జరుగుతున్న హింసను దాడులను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ఎన్నికల్లో కూటమి కుట్రను ముస్లింలు, క్రైస్తవులు తమకున్న ఓటు అనే ఆయుధంతో ఎదుర్కోవాల న్నారు. సాధ్యం కాని హామీలు ఇచ్చిన టిడిపిని గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక నగదు బదిలీ పథకాలు రద్దవుతాయన్నారు. ముస్లింలు, క్రైస్తవులు తమ హితులకు, బంధువులకు కూటమి కుట్రలపై అవగాహన కల్పించాలని కోరారు.



'కూటమితో కనుమరుగు కానున్న వైసిపి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి జనసేన బిజెపి కూటమితో వైసిపి కనుమరుగవడం ఖాయమని ఉమ్మడి కూటమి టిడిపి నరసరావుపేట పార్లమెంట్ ఎంపి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణంలోని 30,31,32,33 వార్డులలో టిడిపి, జనసేన,బిజెపి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు.లావు శ్రీకృష్ణ దేవరాయలు, అరవిందబాబు మాట్లాడారు.

కొండకావూరులో ఎన్నికల ప్రచారం

దోచుకునే నాయకుడిని కాదు, ప్రజా సేవ చేయడానికి రాజకీయల్లోకి వచ్చా ఆశీర్వదిస్తే అసెంబ్లీలో ప్రజల గొంతుకను అవుతానని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉమ్మడి కూటమి నరసరావుపేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.శుక్రవారం నరసరావుపేట మండలంలోని కొండకావూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతులను మభ్య పెట్టేందుకే ఆత్రంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులకు రైతు భరోసా కేంద్రాల వలన ఒరిగిందేమి లేదన్నారు.

పాము కాటుతో చిన్నారి దుర్మరణం

ప్రజాశక్తి -పొన్నూరు

పాము కాటుకు గురై చిన్నారి ఉమా సాయి మమత (5) దుర్మరణం చెందింది. చిన్నారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ మండలం పుల్లల చెరువుకి చెందిన ఉమాసాయి మమత తల్లిదండ్రులు రమ్య, చెన్నకేశవులు. పొన్నూరు పట్టణం నిడుబ్రోలు 8వ వార్డు క్యాబిన్ పేటలో తాతయ్య ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసి మమత, తమ్ముడు వచ్చారు. శుక్రవారం తాతయ్య షాపులో పిల్లలతో ఆడుకుంటున్న సమయంలో మమత పాము కాటుకు గురైంది. ఈ విషయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు తెలియజేసింది. స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ వెంటనే పాముకాటు ఇంజక్షన్ ఇచ్చి వైద్యం అందించారు. అయితే మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెదింది. వేసవిలో పుట్టింటికి వచ్చిన చిన్నారి తల్లికి కడుపుకోత మిగిల్చింది. అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నారికి నిండు నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు పక్కవారిని సైతం కంటతడి పెట్టించింది.




ఉమా సాయి మమత (ఫైల్), విలపిస్తున్న కుటుంబ సభ్యులు

7 లోగా ఓటర్ సమాచార స్లిప్ లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఓటర్ సమాచార స్లిప్పులను ఈనెల 7వ తేదీ లోగా సంబంధిత ఓటర్లకు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నరస రావుపేట కలెక్టరేట్ నుండి రిటర్నింగ్ అధికారులు , మున్సిపల్ కమిషనర్లతో వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ స్లిప్పులను త్వరితగతిన అందించేలా చర్యలు చేపట్టాలని, అడ్రస్ లేని ఎపిక్ కార్డులను సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఓటర్లుకు అందేలా చర్యలు తీసు కోవా లని శివశంకర్ సూచించారు. 5న నిర్వహించే సెక్టర్ అధి కారుల శిక్షణ కార్యక్రమంలో ఈవీఎంల భద్రతపై తగు సూచ నలు సలహాలు అందజేయాలన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివరాలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

పాలకవర్గాలు ఏ పార్టీకి చెందిన వారైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ ఆందోళన వ్యక్తం చేశారు. ముగ్గురోడ్డులోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను కూడా ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. నిర్మాణ కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసి నిధులును కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే కార్మికులకు నష్టపరిహారం చెల్లించే విధంగా సమగ్ర చట్టం తీసుకురావాలని కోరారు. నిర్మాణ కార్మికుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఓ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శనపు విజయ్, కోట బాబూరావు, ఫిరోజ్, చిన్ని, సద్గుణరావు, రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులుగా ఫిరోజ్, కార్యదర్శిగా చంద్రబాబు, ట్రెజరర్‌గా వై.శ్రీనివాసరావు, దర్శనపు రాంబాబుతో కమిటీ ఏర్పాటైంది.



మాట్లాడుతున్న నేతాజీ

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-మాచర్ల : షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇంట్లోని కరెంట్ మీటర్‌లో చెలరేగిన మంటలు అంతటా వ్యాపించడంతో ఇల్లు మొత్తం పూర్తిగా మంటలలో కాలిపోయింది. ఈ సంఘటన గురువారం రాత్రి మాచర్లలోని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ వెనుక వీధిలో జరిగింది. కవిసామ్రాట్ గా పేరుగాంచిన మాచర్ల కు చెందిన బెజ్జంకి జగన్నాధ చార్యులు మాస్టర్ భార్య అనారోగ్య కారణంగా ట్రీట్మెంట్ నిమిత్తం నెలరోజులుగా హైదరాబాద్ లోని కొడుకు వద్ద వుంటున్నారు. గురువారం రాత్రి 9.30 గం సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కరెంట్ మీటర్ లో మంటలు చెలరేగాయి. ఇది గమనించిన పక్క ఇంట్లో నివసిస్తున్న జగన్నాథాచార్యులు అత్త కోటేశ్వరమ్మ ఇరుగుపొరుగు వారిని పిలిచింది. స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించారు. మంటలకు గ్యాస్ సిలిండర్, ఎసి బాక్స్ కాలిపోయి పెద్ద శబ్దంతో మంటలు ఇళ్లంతా వ్యాపించాయి. దీంతో భయకంపితులైన స్థానికులు దూరంగా పారిపోయారు. స్థానికుల సమాచారంతో హుటాహుటిన వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలకు ఇల్లు పూర్తిగా కాలిపోయింది. పక్క ఇంటికి వ్యాపించిన మంటలకు బెడ్ రూమ్ లోని కిటికీ, మంచం పై ఉన్న పరుపు తగలబడ్డాయి. సమాచారం తెలుసుకున్న జగన్నాధం కుటుంబం హైద్రాబాద్ నుండి మాచర్ల బయలుదేరారు. సంఘటన జరిగిన సమయంలో పెన్షన్ డబ్బులు కోసం మాచర్ల వచ్చిన జగన్నాథం బంధువులు ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్నారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వారిని బయటకు తీసుకువచ్చారు. ప్రమాదం త్వరగా గుర్తించటం, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చి ప్రమాద తీవ్రతను తగ్గించడం వలన ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. కొంత మేరకు ఆస్తి నష్టం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా సాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలోని బైపాస్‌రోడ్డు అమరావతి ఐకాన్ జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరం ఉత్సాహంగా సాగుతుంది. విశ్రాంత ఎండిఒ ఆర్.ఆదినారాయణ కథలు చెప్పడం, పిల్లలకు మ్యాజిక్ నేర్పించడంపై శిక్షణ ఇచ్చారు. సులభంగా లెక్కలు నేర్చుకోవడంపై ఎస్.లెనిన్‌బాబు అవగాహన కల్పించారు. పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. 28వ తేదీన ప్రారంభమైన శిక్షణా శిబిరం శుక్రవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. రోజురోజుకు పిల్లల సంఖ్య పెరగడం పట్ల ఆర్గనైజర్స్ రమ్య, కల్యాణి అభినందనలు తెలిపారు.

ఇంటివద్దే ఓటేసే ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎన్నికల సంఘం హోం ఓటింగ్‌కి అమలు చేస్తున్న మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 97 మందిని అర్హులుగా గుర్తించామని, నిర్వహణకు సీనియర్ గెజిటెడ్ అధికారులతో 5 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం ప్రారంభమైన హోం ఓటింగ్‌లో 97 మంది ఓటర్లకుగాను 71 మంది ఓట్లు పోల్ అయ్యాయన్నారు. మిగిలిన వారి ఓట్లు శనివారం పోల్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రక్రియలో అధికారులతో పాటు తూర్పు నియోజకవర్గంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎలక్షన్ ఏజెంట్లు కూడా పాల్గొని ఎన్నికల సరళిని పరిశీలించారని తెలిపారు.

కూటమి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు: మండల కేంద్రం తుళ్లూరులో టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ రోడ్ షో నిర్వ హించారు. నియోజకవర్గ టిడిపి ఆర్‌టి ఎస్ కోఆర్డినేటర్ నెలకుదిటి చందు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఇదిలా ఉండగా, శ్రావణ్ కుమార్ తీరుపై కార్యకర్తలు మండిపడ్డారు. పెట్రోల్ బంక్ దగ్గర శ్రావణ్ కుమార్ రాక కోసం కార్యకర్తలు ఎదురు చూశారు. కారులో వచ్చిన ఆయన వారిని పట్టించు కోకుండా వెళ్లిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-తెనాలి: టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ శుక్రవారం కోపల్లె, అంగల కుదురు, చావావారి పాలెంలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. తొలుత అంగలకుదురు, చావావారిపాలెంలలో ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జాడలు లేవని విమ ర్శించారు. తనను గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళికతో తెనాలిని అభివృద్ధి చేస్తానని వివరించారు.

Format C-1

(For information to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest & Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate	:	AMARTHALURI VENKATESWARA RAO s/o Kotaiah R/o Door No.26-3-674, 18th Line, Yathiraja Nagar, GUNTUR WEST, (A.P.)
Name of Political Party	:	Marxist Communist Party of India (United) MCPI (U)
Name of Election	:	General Elections - 2024
Name of Constituency	:	13 – GUNTUR PARLIAMENTARY CONSTITUENCY

I, Amarthaluri Venkateswara Rao (Name of Candidate) a candidate for the above mentioned Election, declare for public information the following details about my criminal antecedents.

S.No.	Name of the Court	Case No. & dated	Staus of Case(s)	Section(s) Acts concerned and brief description of offences
1.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	CC No. 5442/2023 Nagarampalem Police Station Dt. 09.06.2023	For the 1st Exam-ination	U/s.498A, 323, 506 IPC occurred on 09.06.2023 at 5th Lane, Kannavari Thota, Guntur. Same reported on 10.06.2023 between Amarthaluri Geethika vs. A.V.R. The defacto complaint gave false allegations against me that I beat her with hands and legs and said that harassed her in this case.
2.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	CC No. 5440/2023 Nagarampalem Police Station Dt. 19.05.2023	For the 1st Examination	U/s.498A, 506 IPC occurred on 19.05.2003 at 2nd Line, Sivaram Nagar, Chuttu gunta, Guntur town same repo-rted on 19.05.2023 at 15.00 hrs. between Nerusu Geethika Vs. A.V.R. The defacto complaint gave false allegations against me that I harassed her mentally and physically and she stated that I cheated her.
3.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	Cr.No. 118/2023 Nagarampalem Police Station Dt. 24.03.2022	Under Investigation	U/s.498A, 354B, 323 IPC occurred on 24.03.2022 near Syam Hotel, same reported to Nagarampalem PS, Guntur between Santosh Kumari Vs. AVR, Defacto complaint gave report that beat her with legs and hands
4.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	Cr. No. 175/2023 DISHA PS Guntur Dt. 07.07.2023	Under Investigation	U/s.354, 354A, 506, 509 r/w 34 IPC occurred on 07.07.2023 at A.C. Law College, Guntur. The defacto complaint stated that A2, in this case came along with A1, A3. A3 wo/ A1 came and opened the Principal Chamber doors. A1 suspended by Principal of the College.

All the above cases were imposed punishment within the period of 7 years

Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) and punishment imposed	Maximumpunishment imposed
1	Not applicable	Not applicable	Not applicable
2.	Not applicable	Not applicable	Not applicable
3.	Not applicable	Not applicable	Not applicable
4.	Not applicable	Not applicable	Not applicable

Sd/- AMARHTALURI VENKATESWARA RAO
13 – GUNTUR PARLIAMENTARY CONSTITUENCY

రైతులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-మాచర్ల

ఎన్డీఏ కూటమి అధి కారంలోకి రాగానే రైతు లకు అండగా ఉం టుం దని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచరలోని పార్టీ కార్యా లయంలో మాచర్ల మండల పరిధిలోని 10 బీసీ కుటుంబాలు, వెల్దుర్తి మండల పరిధిలోని శ్రీరాంపురం తండాకు చెందిన 15 ఎస్సీ కుటుం బాలు, రెంటచింతల మం డల పరిధిలోని తుమ్మ కోట గ్రామానికి చెందిన పది బీసీ కుటుం బాలు, పాల్వాయి గేటుకు చెందిన 8 బీసీ కుటుం బాలు బ్రహ్మారెడ్డి సమ క్షంలో వైసీపీని వీడి టిడి పిలో చేరారు. ఈ సంద ర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లా డుతూ పాడి రం గానికి చెందిన గోపాల మిత్ర లను పునర్ నియామక చర్యలు తీసుకుంటా మన్నారు. పశువుల కొను గోలు, దాణా, పశువుల మందులు కొనుగోలుపై సబ్సిడీ కల్పిస్తామన్నారు. సామాజిక పెన్షన్లను రూ. 4,000కు పెంచి ఇంటి వద్దనే అందజేస్తా మని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలకంపాడు సెంటర్‌లో నూతన విద్యు త్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం 4వ తేదీ శని వారం ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు నులకపేట, ఉండ వల్లి,పోలకంపాడు లో విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడు తుందని డిఇఎ. సత్య నారాయణ, ఎఇ షణ్ముఖ రావు తెలిపారు. విని యోగదారులు సహ కరిం చాలని కోరారు.

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO. 718/2021

బిట్వీన్
నూతక్కిప్రభాకరరావు ..... వాది
vs
మేదరమెట్ల ఇందిరా మరియు వగైరాలు ..... ప్రతివాదులు

To,
D1. మేదరమెట్ల ఇందిరా భర్త లేట్ దామోదరరావు @ బాలయ్య
D2. మేదరమెట్ల అనిల్ తండ్రి లేట్ దామోదరరావు @బాలయ్య
D3. మేదరమెట్ల నరేంద్ర తండ్రి లేట్ దామోదరరావు @ బాలయ్య
R/o డోర్ నెం.5-17-28, దుర్గా నివాస్ భవన్, వికాస్ నగర్, 3వ లైన్,1వ అడ్డ రోడ్డు, గుంటూరు సిటీ మరియు మండలం,గుంటూరు జిల్లా

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 06-05-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 06.05.2024

శ్రీ బి.ఎల్.చిన్నయ్య
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.
సెల్ :9848771757

నోటీసు
మహా రాజశ్రీ తెనాలి సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA.No.191/2022 in O.S.No.44/2019

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుగ్గిరాల బ్రాంచ్, దుగ్గిరాల, గుంటూరు జిల్లా, రిప్రెజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ ....పిటిషనర్/ప్లెయిన్టిఫ్
మరియు
శ్రీ లక్ష్మి రైతుమిత్ర గ్రూప్, కె.ఆర్. కొండూరు రిప్రజెంటెడ్ బై కన్వీనర్, కో-కన్వీనర్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

To
R15. కత్తిక హేమ చంద్రరావు, తండ్రి వెంకట రమణ (లేటు),
R16. కత్తిక భరత్ కుమార్, తండ్రి: వెంకట రమణ (లేటు),
R17. కత్తిక అనిత, భర్త వెంకట రమణ (లేటు),
R15, R16, R17, అందరు జె. హనుమంతరావు హాస్పటల్ దగ్గర, గంగానమ్మ పేట, తెనాలి, గుంటూరు జిల్లా.
R18. దూల సీతారావమ్మ, భర్త:సాంబశివరావు,
R19. దూల కోటేశ్వరమ్మ, భర్త: గోపి ప్రసాద్ (లేటు),
R18,**R19** అందరు డోర్ నెం. 1-37, సాయి బాబా గుడి దగ్గర, కె. ఆర్. కొండూరు, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
R20. కొత్తమాసు కనక దుర్గ, భర్త: రాజేంద్రప్రసాద్ (లేటు), కె.ఆర్.కొండూరు, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
R22.. యేడ్లూరి మైద, భర్త:లక్ష్మయ్య (లేటు), అడ్మినిషేషన్ డిపార్ట్మెంట్ చందన లేడిస్ హాస్టల్, మాచవరం.

పై IA.No.191/2022 లో రెస్పాండెంట్స్ (R15 to R20) మరియు R22 లు అయిన మిమ్ములను వారసులుగా చేర్చమని ఆర్డర్ 22 రూల్ 4 అండ్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి. పిటిషన్ నిమిత్తం పలుమార్లు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను అందుకొనక కావాలని కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు మీకు నోటిసు అందు నిమిత్తం వార్తాపత్రిక ద్వారా పంపమని ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అందజేయడమైనది. సదరు పై తెల్పిన IA.No.191/2022, ది.10-05-2024వ తేదీన మీ హాజరుకు వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం 10.30ని.లకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరుగారి ద్వారా గానీ సదరు కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారిఉత్తర్వులతో)
వాయిదా తేది: 10-05-2024
ఉదయం 10-30 ని.లకు

వాకా. రామగోపాల్ గౌడ్,
వాది తరుపున న్యాయవాది
మంగళగిరి.
తెనాలి,
ది.03-05-2024 **సెల్: 9848116475.**

నోటీసు
మహా రాజశ్రీ తెనాలి సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
IA.No.189/2022 in O.S.No.44/2019

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దుగ్గిరాల బ్రాంచ్, దుగ్గిరాల, గుంటూరు జిల్లా, రిప్రెజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ .... పిటిషనర్/ప్లెయిన్టిఫ్
మరియు
శ్రీ లక్ష్మి రైతుమిత్ర గ్రూప్, కె, ఆర్. కొండూరు రిప్రజెంటెడ్ బై కన్వీనర్, కో-కన్వీనర్ మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

To
R15. కత్తిక హేమ చంద్రరావు, తండ్రి వెంకట రమణ (లేటు),
R16. కత్తిక భరత్ కుమార్, తండ్రి వెంకట రమణ (లేటు),
R17. కత్తిక అనిత, భర్త:వెంకట రమణ (లేటు),
R15, R16, R17, అందరు జె. హనుమంతరావు హాస్పటల్ దగ్గర, గంగానమ్మ పేట, తెనాలి, గుంటూరు జిల్లా.
R18 దూల సీతారావమ్మ, భర్త:సాంబశివరావు,
R19 దూల కోటేశ్వరమ్మ, భర్త: గోపి ప్రసాద్ (లేటు),
R18,**R19** అందరు డోర్ నెం. 1-37, సాయి బాబా గుడి దగ్గర, కె.ఆర్. కొండూరు, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
R20. కొత్తమాసు కనక దుర్గ, భర్త:రాజేంద్రప్రసాద్ (లేటు), కె.ఆర్.కొండూరు, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.
R22.. యేడ్లూరి మైద, భర్త:లక్ష్మయ్య (లేటు), అడ్మినిషేషన్ డిపార్ట్మెంట్, చందన లేడిస్ హాస్టల్, మాచవరం.

పై IA.No.189/2022 లో రెస్పాండెంట్స్ (R15 to R20) మరియు R22 లు అయిన మీరు సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ అండ్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి. పిటిషన్ నిమిత్తం పలుమార్లు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను అందుకొనక కావాలని కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు మీకు నోటిసుఅందు నిమిత్తం వార్తాపత్రిక ద్వారా పంపమని ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అందజేయడమైనది. సదరు పై తెల్పిన IA.No. 189/2022, ది.10-05-2024వ తేదీన మీ హాజరుకు వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం 10.30ని.లకు మీరు స్వయముగాగానీ లేదా ప్లీడరుగారి ద్వారా గానీ సదరు కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 10-05-2024
ఉదయం 10-30 ని.లకు

వాకా. రామగోపాల్ గౌడ్,
వాది తరుపున న్యాయవాది
మంగళగిరి.
తెనాలి,
ది.03-05-2024 **సెల్: 9848116475.**

దావా సమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
OS No: 865/ 2022

Between:
State Bank Of India, SMEC, Guntur,
Rep.by it's Chief Manager ......Plaintiff
And
Lakkoju Siva Durga Prasad .... Defendant
To.
Lakkoju Siva Durga Prasad, S/o.Venkata Ramana, R/o.# 12-15-349, 1st line,Old Pattabhipuram,Near DRM Office,Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:15-05-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-05-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

గృహ ఓటింగ్ నిర్వహణకు 15 బృందాలు : జెసి

మంగళగిరిలో ఓటు వినియోగించుకున్న 82 సంవత్సరాలు నేరెళ్ల జయలక్ష్మి



ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరములు వయసు కలిగిన వారు 212, దివ్యాంగులు 240 మంది మొత్తం 452 వీరందరికి గృహ ఓటింగ్ ఎంపిక చేసుకున్నారని రిటర్నింగ్ అధికారి జి రాజకుమారి శుక్రవారం తెలిపారు. ఈ ఓటర్ల కొరకు 15 పోలింగ్ బందాలను రాజకుమారి ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి బందంలో ఒక ప్రెసిడెంట్ అధికారి ఒక అసిస్టెంట్ అధికారి ఒక సూక్ష్మ పరిశీలకులు ఒక పోలీసు సెక్యూరిటీ ఒక వీడియో గ్రాఫర్ ఉంటారన్నారు. ఈ బందాలు 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు రూట్ ప్లాన్ ప్రకారం ఓటర్ ఇంటికి వెళ్లి ఓటింగ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేదరు. ఈ సమయంలో ఇంటి వద్ద వారు లేకపోయినే 7 వ తేదీలలో మరియొకసారి ఓటర్ల ఇంటికి వెళ్లటం జరుగుతుంది. ఈ బందాలకు తగు శిక్షణ రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఇవ్వడం జరిగింది. పోటీలో ఉన్న అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్స్ బూత్ లెవెల్ ఏజెంట్స్ ఈ ప్రక్రియను గమనించడానికి హాజరు హాజరు కావచ్చు అని రిటర్నింగ్ అధికారి రాజకుమారి తెలిపారు. మంగళగిరిలో ఇంటి వద్ద ఉన్న వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 82 సంవత్సరాల నేరెళ్ల జయలక్ష్మి ఓటు వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మంగళగిరిలో మహిళా ఓటర్లు అధికం..



ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు పురుషుల కంటే 11099 అధికంగా ఉన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 286 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నియోజకవర్గం మొత్తంగా ఓటర్లు 2,92,432 ఉన్నారు. వారిలో పురుషులు 1,40,660, మహిళలు 1,51,759 ఉన్నారు. ఇతరులు 13 మంది ఉన్నారు. తాడేపల్లి రూరల్ మండలంలో 41 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పురుషుల ఓటర్లు 21,061, మహిళా ఓటర్లు 22,724, ఇతరులు ఒకరు ఉన్నారు. మొత్తంగా 43, 786 ఓటర్లు ఉన్నారు. తాడేపల్లి పట్టణంలో 48 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పురుషుల ఓటర్లు 25,600 ఉన్నారు. మహిళలు 27,555 ఉన్నారు. మొత్తంగా 53, 155 ఓటర్లు ఉన్నారు. మంగళగిరి రూరల్ మండలంలో 77 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పురుషులు 37,029, మహిళలు 40,048 ఉన్నారు. ఇతరులు ముగ్గురు. మొత్తంగా 77,080 ఓటర్లు ఉన్నారు. మంగళగిరి టౌన్ 62 పోలింగ్ కేంద్రాల్లో పురుషులు 32,046, మహిళలు 34,604 మంది ఓటర్లు ఉన్నారు. ఇతరులు 5. మొత్తంగా 66,655 మంది ఓటర్లు ఉన్నారు. దుగ్గిరాల మండలంలో 58 పోలింగ్ కేంద్రాల్లో పురుషులు 24,924, మహిళలు 26,828, ఇతరులు 4 ఉన్నారు. మొత్తంగా 51,756 మంది ఓటర్లు దుగ్గిరాల మండలంలో ఉన్నారు. మొత్తంగా చూసుకుంటే మహిళా ఓటర్లు 11099 మంది ఓటర్లు పురుషుల కంటే అధికంగా ఉన్నారు. మహిళా ఓటర్లు ఎటువైపు వుంటారో చూడాలి.



పెదకూరపాడు వైసీపీ అభ్యర్థి నంబూరు శంకరరావు భార్య వసంతకుమారి ప్రచారం



టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ భార్య లావణ్య ప్రచారం

పతుల కోసం సతుల హోరాహోరీ ప్రచారం

అభ్యర్థుల భార్యలు.. వరసకు తల్లీకూతుళ్లు

పెదకూరపాడులో టిడిపి, వైసిపి అభ్యర్థుల తరపున ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు


సార్వత్రిక ఎన్నికల్లో పతుల విజయం కోసం సతులు హోరా హోరీ ప్రచారం చేస్తున్నారు. పెదకూరపాడులో వైసిపి, టిడిపి అభ్యర్థుల భార్యలు తమ భర్తల గెలుపుకోసం ప్రతి ఇంటి గడపను తడుతున్నారు. ఓటు అనే ఆయుధం కోసం రాజదర్బార్ లాంటి నివాసాల్లో ఉండే వారు సైతం ప్రత్యక్షంగా కనిపించే పరిస్థితి ఉంది. సామాన్యులు వెళ్తే కనపడని కుటుంబ సభ్యులు, కనిపించినా పలకరించని మహిళలు నేడు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. సంవత్సరం నుంచి పెదకూరపాడు నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే నంబూరు శంకరరావు భార్య వసంతకుమారి విస్తృత ప్రచారం చేపట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఇంటింటి ప్రచారం చేపట్టారు. బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడు, అమరావతి మండలాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లడం గడిచిన ఐదు సంవత్సరాలు మేలు చేశాం, పథకాలు ఇంటికి అందించాం, నాడు నేడు పాఠశాలలు ఆసుపత్రులు అభివృద్ధి చేశామని ప్రచారం చేస్తున్నారు. వారి చేతిలో చేయటం, ఇంట్లో కూర్చోవడం, అల్పాహారం, తేనీరు సేవించడం లాంటి చర్యలతో ఓటర్లకు దగ్గరయ్య ప్రయత్నం చేస్తున్నారు. చొరవ చూపి వంటింట్లో కూడా వెళుతున్నారు. ఎమ్మెల్యే భార్య కావడంతో ప్రజలు కూడా ప్రచారాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఏ సమస్య వచ్చినా తాను కూడా పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీలు ఇస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుభవమున్న వసంత కుమారి, ఆమెతోపాటు ఆమె దగ్గరి బంధువులు, స్నేహితులు కూడా బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహించడం మహిళలను ఆకట్టుకుంటుంది.

తెలుగుదేశం పార్టీ తరపున భాష్యం ప్రవీణ్ తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితాను మార్చి 14న ప్రకటించింది. ఆ ప్రకటనలో పెదకూరపాడు నియోజకవర్గానికి భాష్యం ప్రవీణ్‌కు యువత కోటాలో కేటాయించారు. అప్పటినుండి ప్రవీణ్ భార్య భాష్యం లావణ్య, వారి బంధువులు దీప్తి, ఇంకా పలువురు విస్తృత ప్రచారం చేపట్టారు. పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాల్లో గ్రామాల వారిగా షెడ్యూల్ కేటాయించారు. దాని ప్రకారం రాత్రి పది గంటల వరకూ ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి లావణ్య కొత్తయినా మహిళలతో మాటామంతితో ఆకట్టుకుంటుంది. రాజధాని అమరావతిలో ఉంటుంది. అభివృద్ధి చెందాలంటే అవకాశం ఇవ్వాలని ప్రచారంలో చెబుతున్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న, ఆస్తులు కాపాడుకోవాలన్న అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వైసిపి అభ్యర్థి శంకరరావు భార్య నంబూరు వసంతకుమారి, టిడిపి అభ్యర్థి ప్రవీణ్ భార్య భాష్యం లావణ్య వరుసకు తల్లి కూతుర్లు కావడం విశేషం. వీరి ఇరువురి ప్రచారం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో భర్తల తరపున భార్యలు ప్రచారం నిర్వహించారు. కానీ ఈ స్థాయిలో రాత్రింబవళ్ళు ప్రచారం నిర్వహించడం మొదటిసారి. ఓటర్లను ఎవరి ప్రచారం ఆకట్టుకుంటుందో తెలియాలంటే కొంతకాలం వేచి ఉండవలసిందే.



ఆహా..ఏమిచిత్రం.. విచిత్రం


తాడికొండ నియోజకవర్గంలో నాడు ప్రతిపక్షం.. నేడు మిత్ర పక్షం



నాడు

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ నియోజకవర్గంలో విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఈ స్థానం నుంచి జనసేన, బిజెపి మద్దతుతో పోటీ చేస్తున్న తెనాలి శ్రావణ్ కుమార్‌కు నాడు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నవారు నేడు ఆయన వెంట నడవాల్సిన పరిస్థితి నెలకొంది. రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని నానుడి. ఇది తాడికొండ నియోజక వర్గంలో రాజకీయ పార్టీల నాయకులకు చక్కగా సరిపోతుంది. 2009లో తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా శ్రావణ్ కుమార్ పోటీలో ఉండగా ఆయనకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరపున డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎన్నికల బరిలో ఉన్నారు. అప్పటి ఎన్నికల పోరులో శ్రావణ్ కుమార్ పై మాణిక్య వర ప్రసాద్ గెలిచారు. 2014లో హెనీ క్రిస్టినా వైసిపి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి శ్రావణ్ కుమార్ పై పోటీ చేశారు. ఆ ఎన్నికలలో శ్రావణ్ కుమార్ హెనీ క్రిస్టినాపై విజయం సాధించారు. 2019లో ఉండవల్లి శ్రీదేవి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయగా శ్రావణ్ కుమార్ టిడిపి తరపున పోటీ పడ్డారు. శ్రీదేవి గెలిచారు. విచిత్రంగా నాడు శ్రావణ్ కుమార్‌పై పోటీచేసిన డొక్కా మాణిక్య వర ప్రసాద్, హెనీ క్రిస్టినా, ఉండవల్లి శ్రీదేవి నేడు ఆయన గెలుపుకు కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైసిపి నుంచి ముగ్గురూ టిడిపిలో చేరడమే ఇందుకు కారణం.'రాజకీయాలలో ఇలాంటి విషయాలు సర్వ సాధారణమయ్యాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీ లో వుంటారో చెప్పలేని పరిస్థితు లు ఏర్పడ్డాయి.నిన్న రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న వారు నేడు మిత్రులవున్నారు..' అంటూ జనాలు మాట్లాడేసుకుంటున్నారు.



నేడు

రేపు పొన్నూరులో పవన్‌కల్యాన్ పర్యటన

ప్రజాశక్తి - పొన్నూరు

కూటమి అభ్యర్థులు గుంటూరు పార్లమెంట్‌కు పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరుకు ధూళిపాళ్ల నరేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ పొన్నూరులో 5వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటిస్తారని జనసేన నాయకులు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఆచార్య ఎన్జీరంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తారని నాయకులు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను శుక్రవారం కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జనసేన నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్రాణం మార్కం డేయ బాబు సజ్జా ఫంక్షన్‌హాలు ఎదురు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ల్యాండింగ్ సభా స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి విధానాలతో పొంచిఉన్న పెను ప్రమాదం

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలలో 25 పార్లమెంటు స్థానాలలో బరిలో నిలిచిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బిజెపి టిడిపి జనసేన కూటమిని నిరంకుశ వైసిపిని రానున్న ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమిని బలపరచాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల కంటే భిన్నంగా ఆంధ్ర రాష్ట్రంలో పరిస్థితి నెలకొందని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి జనసేన బిజెపితో కలిసి ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల కాలంలో దేశంలోని రైతులు, ప్రజలు, కార్మికులు, చేతివృత్తి దారులు,శ్రమ జీవుల వ్యతిరేక విధానాలను అవలంబించిందని, పెట్టుబడుదారుల ఆస్తులు పెరగడం కోసం దాని విధానాలను మార్చుకుందన్నారు. విభజన హామీలు ,ప్రత్యేక హొదా, పోలవరం, రాజధాని నిధులు ఇవ్వకుండా మోసం చేసి తిరిగి మళ్ళీ 3వ సారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్లోని సున్నితమైన అంశాలను తీసుకొని భావోద్వేగాలను రెచ్చగొట్టి మతోన్మాదం పేరిట కార్మిక, ప్రజా, రైతు పోరాటాలను అణిచి వేస్తుందని ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగానికి, ఫెడరలిజానికి, దేశ భవిష్యత్తుకు భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశ విలువలకు బిజెపి విధానాల ద్వారా ప్రమాదం పొంచిఉందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసిందని మళ్లీ బిజెపి గెలిస్తే దేశాన్ని తాకట్టు పెడుతుందన్నారు. దేశంలోని ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి బిజెపి విధానాలు కొనసాగిస్తోందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి పేదలపై భారం మోపుతూ పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచి పెడుతుందన్నారు. ఇచ్చిన హామీలను గడిచిన 10 ఏళ్లలో ఒక్కటి అమలు పర్చలేదన్నారు. పల్నాడు జిల్లాలో ఇండియా కూటమి లోని కాంగ్రెస్ అభ్యర్థి పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని అవకాశవాద రాజకీయాలకు ప్రజలు చైతన్య వంతంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఆంజనేయ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జి.మల్లీశ్వరి, నాయకులు సుబాని తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ నియోజకవర్గానికి ఈవిఎంల కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పార్లమెంట్ ఎన్నికలకు కేటాయించిన ఈవీఎంలను పోలింగ్ బూత్‌లకు కేటాయింపు కోసం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, తాడికొండ, ప్రత్తిపాడు, గుంటూరువెస్ట్, గుంటూరు ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు కార్తీకా, మంగళగిరి, పొన్నూరు, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గముల ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్ , గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ పరిశీలకులు సత్యరత్ అనురుధ్ పంకజ్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మ్రిణల్‌కుమార్‌దాస్, తాడికొండ, మంగళగరి, పొన్నూరు తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు రాధానాథ్ పురోహిత్, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు ఎర్నే వినోద్ కుమార్ చంద్రాభాన్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం ద్వారా రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్‌కు సంబంధించి వినియోగించే బ్యాలెట్ యూనిట్, కంట్రోల్, వీవీప్యాట్ యూనిట్లను మొదటి ర్యాండమైజేషన్ ద్వారా, అదనంగా కావాల్సిన బ్యాలెట్ యూనిట్‌లను సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు రాజకీయపార్టీల సమక్షంలో కేటాయించటం జరిగిందన్నారు. వీటిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ బూత్ లకు కేటాయించటం జరుగుతుందని, పోలింగ్ బూత్‌లకు కేటాయించిన ఈవీఎం యూనిట్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు ఇవ్వటం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1915 పోలింగ్ బూత్‌లలో 1309 పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్ నిర్వహించటం జరుగుతుందని, 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు మైక్రో అబ్జర్వర్‌ను నియమించామన్నారు. 85 ఏళ్ల వయస్సు దాటిన వారికి, విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకోవటానికి హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2,347 మంది హెూం ఓటింగ్‌కు అంగీకారం తెలిపారన్నారు. గుంటూరు పార్లమెంట్‌కు సంబంధించి ఈటీపీబీఎస్, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన ఓట్లను కలెక్టరేట్‌లోని ట్రెజరీలోని స్ట్రాంగ్ రూంలో అభ్యర్థుల సమక్షంలోనే భద్రపరచటం జరుగుతుందన్నరు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డిఆర్ఒ పెద్దిరోజా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఈవిఎంల కమిషనింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఈవిఎంల కమిషనింగ్ విధులు కేటాయించబడిన అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏసి కాలేజిలో జరుగుతున్న తూర్పు నియోజకవర్గ ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ ఈవిఎంల కమిషనింగ్ ఏసి కాలేజిలో జరుగుతుందని, కమిషనింగ్‌కు సెక్టార్ అధికారుల వారీగా భాధ్యతలు కేటాయించామన్నారు. విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా కమిషనింగ్ నిర్వహించాలన్నారు. కమిషనింగ్‌లో ఏ సమస్య ఎదురైనా వెంటనే టెక్నికల్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల దష్టికి తీసుకురావాలని తెలిపారు. శనివారం పార్లమెంట్ ఈవిఎంల కమిషనింగ్ జరుగుతుందన్నారు.

పేదల ప్రతినిధులను చట్టసభలకు పంపించండి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి

పేదల సమస్యల కోసం నిరంతర పనిచేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులోని భగత్ సింగ్ నగర్, శ్రామిక నగర్, సుందరయ్య నగర్, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, పాత మంగళగిరి ప్రాంతాల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ రోడ్‌షో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం, ఇళ్ల పట్టాల కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీలే అని అన్నారు. అందులో సిపిఎం అగ్రభాగాన ఉండి పోరాటం చేసిందని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేసింది కమ్యూనిస్టు పార్టీలు లేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించుకొని పార్లమెంటుకు, శాసనసభకు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం అభ్యర్థి మంగళగిరి నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. మౌలిక సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులను గెలిపించా లని కోరారు. ప్రజలపై భారాలు వేసే పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. వైసిపి, టిడిపి పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగేయ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం చలపతిరావు, కే ఏడుకొండలు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, సిపిఎం నాయకులు గోలి దుర్గాప్రసాద్, పి అన్వర్, ఈ విజయలక్ష్మి, ఎం చంద్ర, ఈ కాటమరాజు, బి స్వామినాథ్, ఎస్ కోటేశ్వరావు, షేక్ ఖాసీం వలి, ఏ నికల్సన్, యశ్వంత్, కే వెంకటేశ్వరరావు, ఎం కిరణ్, నవిత, షేక్ కాసిం, ఎస్ నరసింహారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ నాయకులు పి నాగేశ్వరావు, జాలాది జాన్ బాబు, జి పట్టాభి, కే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. రోడ్ షో కార్యక్రమంలో తీన్మార్, ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :ఇండియా వేదిక బలపరిచిన జొన్నా శివశంకరరావు, జంగాల అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం తాడేపల్లిలోని పోలీస్‌స్టేషన్ వెనుక బజార్, కొండ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం, కంకి కొడవలి గుర్తులపై ఓట్లు వేయాలని కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. కృష్ణనగర్‌లోని వడ్డెరపాలెంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముస్లిం, దళితులు నివశిస్తున్న ప్రాంతాల్లో బిజెపి చేస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, గాదె సుబ్బారెడ్డి, శౌరి, వి.శాస్త్రి, యేషయ్య, తులసమ్మ, దర్శనపు విజయ్, కోట బాబూరావు, వై.శ్రీనివాసరావు, ఫిరోజ్ పాల్గొన్నారు. యాదవపాలెంలో నల్లగొర్ల శ్రీను అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి ప్రసంగించారు. మతతత్వ విధానాలతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ దేశాన్ని తిరోగమనంలో పయనింపజేస్తున్న బిజెపి, దానికి తొత్తులుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపి, జనసేనలను ఓడించాలనికోరారు. సమావేశంలో నల్లగొర్ల రామమూర్తి, మధు, శ్రీను, రమేష్, బంక కోటేశ్వరమ్మ, నాగేశ్వరమ్మ, తాడిబోయిన సామ్రాజ్యం, ఉగ్గం సత్యవతి, సింకా దుర్గ, పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ :ప్రజల కోసం నిత్యం అండగా నిలిచే, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గ్రామంలో సిపిఎం శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో వామపక్ష అభ్యర్థులైన మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి కొడవలి గుర్తుపైన ఓట్లు వేసి, గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏపూరి గోపాలరావు, బి ముత్యాలరావు, జె రాజకుమార్, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల కృష్ణ, కంచర్ల సాంబశివరావు, కొలన కొండ సిపిఎం నాయకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు, గొట్టిపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువు, పాత మంగళగిరిలో సిపిఎం ప్రచారం



కొలను కొండలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం శ్రేణులు

బకాయిల చెల్లింపునకు సమయం ఇవ్వాలి

టిడ్కో లబ్దిదారులతో కలిసి సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి :పెనుమాక టిడ్కో గృహాల లబ్ధిదారులు బ్యాంకు రుణం చెల్లించేందుకు సమయం ఇవ్వాలని మంగళగిరి నియోజకవర్గ సిపిఎం సీనియర్ నాయకులు, ఉండవల్లి మాజీ సర్పంచ్ జొన్నా శివశంకరరావు కోరారు. ఈ మేరకు టిడ్కో లబ్దిదారులతో కలిసి శుక్రవారం పెనుమాక కెనరా బ్యాంక్ మేనేజర్ హర్షకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిలు చెల్లించాలంటూ లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు వేలం వేస్తామని బ్యాంకు అధికారులు చేస్తున్న ఒత్తిడి ఆపివేయాలన్నారు. రాజధానిలోని టిడ్కో గృహాల లబ్ధిదారులు సీఆర్డీఏ అధికారులకు చెక్కుల ద్వారా జమ చేసిన లక్ష 50 వేల రూపాయల్లో తిరిగి లబ్ధిదారులకు చెల్లించాల్సిన డబ్బులను వెంటనే బ్యాంకులకు జమ చేయాలన్నారు. పనుల లేని సమయంలో బ్యాంకు బకాయిలు చెల్లించకపోతే ఇల్లు వేలం వేస్తామంటూ బ్యాంక్ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, డివిజన్ నాయకులు ఎస్‌కె ఎర్రపీరు మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు పేదల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. కార్పొరేట్లు వేల కోట్ల బ్యాంకు రుణాలు చెల్లించకుండా ఎగ్గొడితే పారు బకాయల పేరుతో వారికి కోట్లాది రూపాయలు రుణమాఫీ చేసిన బ్యాంకు అధికారులు, పేదల పట్ల మాత్రం దయా దాక్షిణ్యాలు లేకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇళ్ల లబ్ధిదారులు కోరిన విధంగా బ్యాంకు రుణాలు చెల్లించేందుకు వారికి సమయం ఇవ్వాలని కోరారు.

ఇండియా వేదిక అభ్యర్థుల్ని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు :సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల్ రాజా శుక్రవారం రాజధాని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడంతో పాటు విభజన హామీల అమలు, పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని సుశీల్ రాజా చెప్పారు. పారిశ్రామికాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వీలు కలుగుతుందన్నారు. వెంకటపాలెం లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మందడం, వెలగపూడి, మల్కాపురం గ్రామాల్లో ప్రచారం జరిపారు. మ్యానిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు చింతల భాస్కరరావు, గుర్రం కొండ సత్యానందం, గుంటుపల్లి వెంకటేశ్వర రావు, కనగాల పూర్ణ చంద్రరావు, కాంగ్రెస్ నాయ కులు మెండెం కోటేశ్వరరావు, కంచర్ల గాంధీ, కొల్లి బాబు పాల్గొన్నారు.



రాజధాని గ్రామాల్లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు



వేముల కోటమ్మను పరామర్శిస్తున్న జొన్నా శివశంకరరావు

సిపిఎం అభిమానికి జొన్నా శివశంకరరావు పరామర్శ

ప్రజాశక్తి-తాడేపల్లి

షుగర్ వ్యాధి వల్ల ఇటీవల కాలు కాల్పోయి ఇంటి దగ్గరే ఉంటున్న ప్రకాష్‌నగర్‌కు చెందిన సిపిఎం అభిమాని వేముల కోటమ్మను మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, రూరల్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. కోటమ్మ సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు సతీమణి. ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఒకవైపు ఉక్కపోత.. మరోవైపు ప్రచార మోత

- ఉక్కిరిబిక్కిరవుతున్న అభ్యర్థులు - జంకుతున్న కార్యకర్తలు
- భానుడి భగభగతో అవస్థ పడుతున్న రాజకీయ పార్టీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భగభగ మండుతున్న భానుడు ప్రతాపానికి చిన్నా, పెద్దా వృద్ధులు ప్రతి ఒక్కరూ అవస్థ పడుతున్నారు. అవసరమేమైనా ఉండి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఎండవేడికి తట్టుకోలేక మనుషులతో పాటు పశుపక్ష్యాదులు అల్లాడుతున్నాయి. ఎండదెబ్బ బారిన పడేలా చేస్తోంది. ఎన్నికల ముంగిట ఎండ తీవ్రత సాధారణ ప్రజానీకంతోపాటు రాజకీయ పార్టీలకూ తలనొప్పిగా మారుతోంది. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు ఎండవేడిమి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తప్పని పరిస్థితుల్లో అభ్యర్థులు కాస్త ధైర్యం చేస్తున్నా వారి వెంట వెళ్లేందుకు కార్యకర్తలు జంకుతున్నారు. జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం ఏకంగా 42 నుండి 45 డిగ్రీలపైనే నమోదు కావస్తుండటం అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తోంది. మరో 9 రోజులలో పోలింగ్ జరగనుండగా అధిక ఉష్ణోగ్రతలు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు విజయమే లక్ష్యంగా పోరాడుతున్న రాజకీయ పార్టీలకు సైతం ఇబ్బందికర పరిస్థితి తలెత్తుతోంది.

ఓ వైపు ఎండవేడి మరోవైపు ఎన్నికల వేడితో రాజకీయ పార్టీల నాయకులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటి ప్రచారం చేయడం పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఆయా పార్టీల నాయకులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈనెల 13న పోలింగ్ జరుగనుండటం ప్రచారానికి కొద్దిరోజులు మాత్రమే సమయం ఉండటంతో ఇంత తక్కువ వ్యవధిలో పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించగలమా అనే సందేహం వారిలో వ్యక్తమవుతోంది. గత నెలలో కేవలం మండల కేంద్రాలకే పరిమితమైన ప్రచారం కొన్ని రోజలు నుంచి పల్లెలు, వార్డులకు చేరడం, అధిక ఉష్ణోగ్రతలు తట్టుకొని ప్రచారం నిర్వహించడం అభ్యర్థులకు సవాలుగా మారుతోంది.

భయపడుతున్న కార్యకర్తలు...

ఎండవేడిమి ఉక్కపోత తీవ్రస్థాయిలో ఉన్నా అభ్యర్థులు తప్పనిసరిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే వారివెంట వచ్చే శ్రేణులు మాత్రం మధ్యలోనే ఆగిపోతున్నారు. కొందరు కార్యకర్తలైతే ఇళ్లు వదిలి బయటకు రావడం లేదు. ఎన్నికలు ఏమో గాని ప్రచారం ప్రాణాల మీదకు వస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 7 గంటలకే ఎండ తీవ్రత పెరగడంతో అభ్యర్థులు, వారి తరపున ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు ఉదయాన్నే ఆయా పల్లెలు, పట్టణాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి ప్రచారంలో నిమగ్నమవుతున్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఎండ వల్ల రహదార్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఉదయం 10 గంటల తర్వాత బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. అయినా భవన నిర్మాణ కార్మికులు, రిక్షాకార్మికులు, ఇతర కూలీలు తమ జీవనాధారం కోసం ఎండలోనూ మలమల మాడుతూ చెమట చిందించక తప్పడం లేదు. మరోవైపు ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకులు ప్రచారం చేసుకోవడానికీ అవస్థ పడుతున్నారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటలకు ప్రచారాన్ని పరిమితం చేసుకుంటున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి : డాక్టర్ కొల్లా అమర్

వీలున్నంత వరకు ఎండలో బయటకు వెళ్లకపోవడం మంచిది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే తలకు టోపీ, లేదా ఏదైనా వస్త్రాన్ని కప్పుకోవాలి. రోజుకు కనీసం ఐదారు లీటర్ల నీటిని తాగాలి. ఎక్కువగా చెరుకురసం, కొబ్బరినీరు, జావ, తాటి ముంజలు, గ్లూకోజ్ వాటర్, నిమ్మ నీళ్లు, ఓఆర్ఎస్, మజ్జిగ తీసుకుంటే మంచిది. మసాలాలు, నూనె ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. వీటితో కూడిన ఆహారం ఒక్కోసారి ప్రమాదానికి దారితీయొచ్చు. చల్లదనం కోసమని ఫ్రిజ్‌లో నీరు తీసుకోకూడదు. తల తిరుగుడు, నీరసం, విరోచనాలు వంటి లక్షణాలుంటే డాక్టర్ల సలహాల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలి.


అడ్డరోడ్డు వద్ద కుండలు లేకుండా ఏర్పాటు చేసిన పందిరి


కూలిపోయిన చలివేంద్రం పందిరి

నీటి కుండలు లేని చలివేంద్రాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పలు రకాల సాకులతో చలివేంద్రం ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల చిన్నచూపు విమర్శలకు తావిస్తోంది. స్థానిక అడ్డరోడ్డు వద్ద, ఎన్ఆర్‌టి సెంటర్లో 10 రోజుల కిందట తాటి ఆకులతో పందిరేసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పందిరిలో ప్రధానంగా ఉండాల్సిన నీటి కుండలను మాత్రం పెట్టలేదు. పైగా గాలులకు అడ్డరోడ్డు వద్ద పందిరి సైతం కూలిపోయింది. ఎన్ఆర్‌టి సెంటర్‌లోని పందిరీ రేపోమాపో అన్నట్లుగా ఉంది. అసలే ఎండలు ముదిరి జనం నానా అవస్థలు పడుతున్నారు. కూలి పనులు చేసుకుంటేగాని పూట గడవని కూలీలు నిత్యం పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. వీరితోపాటు సాధారణ ప్రయాణికులూ ఎండ తీవ్రతకు గుక్కెడు నీళ్లు తాగాలంటే దుకాణాల్లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. వేసవి రోజుల్లోనూ తాగునీరు అందుబాటులో ఉంచలేకపోవడం మున్సిపాల్టీ అసమర్థతా? నిర్లక్ష్యమా? అని నిట్టూర్పులు ప్రజల నుండి వినవస్తున్నాయి.


కట్టావారిపాలెంలో ప్రచారం చేస్తున్న అంబటి రాంబాబు

పేద వర్గాలే జగనన్నకు అండ : రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వ్యక్తిగత స్వార్థంతో నాయకులు, పెత్తందారుల వైపు వెళ్లినా.. సంక్షేమ పథకాలు పొందిన పేదలు మాత్రం జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉన్నారని వైసిపి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని కంటెపూడి, కట్టావారిపాలెం, నందిగామ, గుడిపూడి గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. తనతోపాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తంరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భాష్యం ప్రవీణ్ దంపతుల ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని ఎస్సీ కాలనీలో ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వారి సమస్యలను తెలుసుకుని కూటమి అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా మండలంలోని 75 తాళ్లూరు, పాడిబండ్ల గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ప్రవీణ్ భార్య లావణ్య, కుమారుడు అఖిల్ ప్రచారం చేశారు. కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. భాష్యం దీప్తి, శివరంజని, ఎస్సీ సెల్ నాయకులు ప్రసాదు పాల్గొన్నారు.

కూటమి అధికారంలోకి వచ్చే వరకూ ఆస్తులను సరిచూసుకోండి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎన్నికలు పూర్తయ్యి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకూ ప్రజలంతా తమ ఆస్తుల వివరాలను రెండ్రోజుల కోసారి ఆన్‌లైన్‌లో పరిశీలించుకుంటే ఉండాలని కూటమి తరుపున చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు కుమారుడు



శరత్ అన్నారు. స్థానిక 14, 15వ వార్డుల్లో ఆయన శుక్రవారం తన తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరువాల్లో పత్రాలు బీరువాల్లో ఉండగానే అధికార వైసిపి నేతలు ఆన్‌లైన్‌లో భూములు, ఆస్తులు కొట్టేసే ఘటనలు ఉంటాయన్నారు. సిఎం సొంత జిల్లాలోనే ఇలాంటి దారుణానికి చేనేత కార్మికుని కుటుంబం బలైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పుల్లారావును, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.

ఎండలతో అల్లాడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్


సత్తెనపల్లిలోని తాలూకా సెంటర్‌లో ఎండలో నిలుచున్న ప్రయాణికులు

ప్రచండ భానుడు దెబ్బకు ప్రజలు విలవిల్లాడుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ గణనీయంగా పెరుగుతుంటంతో. ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వడగాల్పులు సైతం వీస్తుండటంతో పిల్లలు, వృద్ధులు అల్లాడుతున్నారు. సత్తెనపల్లిలో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు నమోదు అవుతున్నాయి. ఉదయం 7 గంటలకే భానుడు తన ప్రకోపాన్ని చూపుతున్నాడు. ప్రజలు ఇంటి నుండి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లు జనసంచారం లేక వెలవెల పోతున్నాయి. పలువురు తమ ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఎండవేడిమి నుండి ఉపశమనం పొందేందుకు శీతాలపానీయాలు కొబ్బరి నీళ్లతో దాహార్తిని తీరుచ్చుకుంటున్నారు.

చుక్కా చంద్రపాల్‌ను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



దేశ అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీ తోనే సాధ్యమని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చుక్కా చంద్రపాల్ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని నిర్మలానగర్, అచ్చెంపేట రోడ్డు, అంబేద్కర్ కాలనీ, ఫణిదం సోసైటీ ఏరియా ప్రాంతాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. మతతత్వ, కులతత్వ పార్టీలకు ఓటేస్తే అభివృద్ధి జరగదన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్ మాట్లాడుతూ రైతులను, ముస్లిములను, క్రైస్తవులపై దాడులు చేయిస్తూ దేశ ఆర్థిక పరిస్థితిని కాకావికలం చేసిన బిజెపి, దాని మిత్ర పార్టీలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ సత్తెనపల్లి ఎమ్మెల్యేగా చుక్కా చంద్రపాల్‌ను, నరసరావుపేట ఎంపీగా అలెగ్జాండర్ సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలిచ్చి ఓట్లు అభ్యర్థి:చారు. సిపిఎం నాయకులు కె.శివదుర్గారావు కాంగ్రెస్ నాయకులు కె.ఆనంద్, ఆసిఫ్, జె.శేఖర్, ఎస్.మోహన్‌రావు పాల్గొన్నారు.


పార్టీలోకి చేరిన వారితో యరపతినేని శ్రీనివాసరావు

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - గురజాల

ఎన్‌డిఎ కూటమి తరుపున గురజాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో పలువురు శుక్రవారం టిడిపిలో చేరారు. న్యాయవాది కత్తి చలమరాజు, పట్టణ 19వ వార్డు కౌన్సిలర్ కత్తి రవి, మరికొందరు ఎస్సీలు టిడిపిలో చేరగా వారికి యరపతినేని శ్రీనివాసరావు టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించారు. తామంతా ఈ ఎన్నికల్లో టిడిపి విజయం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జె.లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు, కె.ప్రసంగి, సిహెచ్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని చైర్మన్ ఎస్‌కె రఫాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరా, ఇతర అంశాలపై చర్చ ఉంటుందని, సభ్యులంతా హాజరవ్వాలని కోరారు.

'సాహితీరత్న'కు కవి-కండక్టర్ సన్మానం

ఆర్టీసీ బస్సులో అరుదైన సత్కారం అందుకున్న పూర్ణప్రజ్ఞాచారి

ప్రజాశక్తి-తెనాలి

ఇటీవల డాక్టరేట్ అందుకున్న సాహితీరత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారికి ఆర్టీసీ బస్సులో అరుదైన సత్కారం లభించింది. రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన పూర్ణప్రజ్ఞాచారి ప్రతి రోజు కొలకలూరు నుంచి గుంటూరుకు ఆర్టిసి బస్సులో ప్రయా ణిస్తుంటారు. శుక్రవారం కూడా కొలకలూరులో ఆయన బస్సు ఎక్కారు. అదే బస్సులో తెనాలికి చెందిన కవి, రచయిత ఆళ్ళ నాగేశ్వరరావు కండక్టర్‌గా విధుల్లో ఉన్నారు. ప్రజ్ఞాచారిని గుర్తించి ఆయనను బస్సులోనే 'గీర్వాణ కవుల కవితా గీర్వాణం' పుస్తకాన్ని బహూకరించి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణీకులు కూడా హర్షం వ్యక్తం చేశారు.



ప్రజ్ఞాచారిని సత్కరిస్తున్న కవి ఆళ్ళ



బిఎస్పి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-తాడికొండ

బిఎస్పి నియోజకవర్గ అభ్యర్థి శృంగారపాటి బాబురావు మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పి మేనిఫెస్టో గురించి వివరించారు. ప్రచారంలో గుంటూరు పార్లమెంటరి అభ్యర్థి తెనాలి ప్రకాష్ ,పార్టీ నాయకులు తెనాలి మనోహర్, వంశీ,రామ్ పాల్గొన్నారు .

'రబ్బరుస్టాంప్'కు ఓట్లేయాలని ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ధనవంతులు కావాలని సంకల్పంతో ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ పని చేస్తుందని, ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు (జెకెఆర్) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరిలోని అన్ని ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ రబ్బర్ స్టాంప్‌కు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెకెఆర్ మాట్లాడారు. ప్రత్యేకించి పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలందరికీ అమరావతి రాజధానిలో 1000 గజాల స్థలాలు ఇస్తామని అన్నారు.

నిరుద్యోగ చైతన్య యాత్ర కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

నిరుద్యోగ చైతన్య యాత్ర శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌కు వచ్చింది. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత ఇబ్బందులు పడ్డారని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షిచారు.

'మాదిగలకు తీరని అన్యాయం'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎస్సీలకు చెందిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ముఖ్యమంత్రి జగన్‌ని ఎన్నికల్లో ఓడించాలని మాదిగ కుల సంఘాల జెఎసి అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు అన్నారు. తెనాలి నియోజకవర్గ కూటమి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను శుక్రవారం తన పార్టీ కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మనోహర్ చేతుల మీదుగా మద్దతు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు నవరత్నాల పేరుతో దారి మళ్లించి మాదిగలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగం, సంక్షేమం, రాజకీయ రంగాల్లో దళితులను అభివృద్ధి పేరిట ఇరవై ఏళ్ల వెనక్కి తీసుకెళ్లాడని దుయ్యపట్టారు. కార్యక్రమంలో దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రాజు, మాదిగ చర్మకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేజెండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగా సంక్షేమ సంఘం అధ్యక్షులు వనం నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె.కోటేశ్వరరావు మాదిగ, డివిఎఫ్ తెనాలి మండల అధ్యక్షులు ఎస్.శశి కిరణ్ పాల్గొన్నారు.

బయలుపడిన సదాశివరాయల కాలం నాటి వలయ వామన స్థంభ శాసనం

ప్రజాశక్తి-తెనాలి

చారిత్రక అన్వేషకులకు సదాశివరాయల కాలం నాటి వలయ వామన స్థంభ శాసనం లభ్యమైంది. ఈ విషయాన్ని చారిత్రక అన్వేషకులు నల్లగొర్ల వేదాద్రి, ఆర్కియాలజిస్ట్, చరిత్ర కారుడు డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డి శుక్రవారం తెనాలిలో వెల్లడించారు. ఈ శాసనానికి సం బంధించిన వివరాలిలా ఉన్నాయి. తెనాలి డివిజన్‌లోని పెదరావూరు శివారు యడవూరు-జంపని గ్రామాల మధ్య ఇటీవల వలయ వామన స్థంభ శాసనాన్ని గుర్తించినట్లు చెప్పారు. దానిపై ఉన్న శాసనాన్ని చరిత్రకారుడు రామోజు హరగోపాల్ చదివి వినిపించగా, స్థపతి ఈమని శివనాగిరెడ్డి శాసన పాఠాన్ని, చారిత్రక సమయాలను నిర్ధారించి, వెల్లడించారు. విజయనగర చక్రవర్తి సదాశివరాయలు పరిపాలిస్తున్న కాలంలో స్థానిక మహామండలీశ్వరుడు రామరాజవెంకటాద్రిదేవులు అప్పటి జంపని పేరైన శ్రీరంగరాజపురం అనే అగ్రహారం పొలిమేరలో ఈ శాసనాన్ని నాటించినట్లు ఉందని తెలిపారు.

సదాశివరాయలు ఆజ్ఞ మేరకు, కొల్లిపర గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేసిన విషయం శాసనంలో పొందుపరచబడిందన్నారు. ఈ శాసనాన్ని స్థానిక పరిశోధకుడు నల్లగొర్ల వేదాద్రి గుర్తించారు. ఈ శాసనం 1544 సంవత్సరంలో నాటబడిందని తెలిపారు. చారిత్రక ఆధారమైన ఈ శాసనాన్ని భద్రపరచాల్సిందిగా జంపని గ్రామస్తులను, పురావస్తుశాఖను కోరినట్లు చెప్పారు.



గుర్తించిన వలయ వామన స్థంభ శాసనంతో వేదాద్రి



పార్క్ రోడ్డులో ప్రచారం నిర్వహిస్తున్న లావణ్య

మురుగుడు లావణ్య ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్య శుక్రవారం పట్టణంలోని భగత్ సింగ్ నగర్, పార్క్ రోడ్డు ప్రాంతాలలో పర్యటించారు. ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు ఎం.శేషగిరిరావు, ఎమ్మెల్సి మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసిపి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, నాయకులు మురుగుడు సత్యం, సంకే సునీత పాల్గొన్నారు.

పొన్నూరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా

ప్రజాశక్తి- పొన్నూరు

మండల పరిధిలోని నండూరు,చిన్న ఇటికంపాడు, వల్లభరాపాలెం, పెద్దపాలెం, మన్నవ గ్రామాల్లోపొన్నూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన పున్న ప్రతిష్ఠించుకునేందుకు ప్రతి ఒక్కరూ వైసిపి అభ్యర్థులను ఓట్లేసి గెలిపించుకోవాలని వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఓట్లు వేసి గెలిపిస్తే ఓట్లు వేసి గెలిపిస్తే పొన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని అన్నారు. పొరపాటున టిడిపికి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని అన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న అంబటి మురళీకృష్ణ కుటుంబసభ్యులు

బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట

అంబటి మురళీకష్ణ గెలుపు కోసం పట్టణంలో 19వ వార్డు, పాత పొన్నూరు సెంటర్ నుండి గాంధీబొమ్మ సెంటర్ ఆర్టీసీ డిపో ప్రాంతం, 4వ వార్డులోని మార్కెట్ సెంటర్‌లో పలు వ్యాపారులు, కార్మికులను, కూరగాయల మార్కెట్ వద్ద రైతులతో, మార్కెట్ వ్యాపారస్తులు పలువురు మార్కెట్ పెద్దలను కలిసి అంబటి మురళీకృష్ణ, కిలారి వెంకట రోశయ్యలను గెలిపించాలని కోరుతూ ఓటర్లను కలిసి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వైసిపికి ఓటు వేయడం ద్వారా సంక్షేమ పథకాలు తిరిగి అమలు పరచుకుందామని మురళీకృష్ణ కుటుంబసభ్యులు అన్నారు. ప్రచారంలో మురళీకృష్ణ కుటుంబసభ్యులు ప్రత్యూష, సందీప్ ,ప్రశాంతి , మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి, అనిల కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో ప్రెసిడెన్సీ హై స్కూల్ ప్రథమ స్థానం

ప్రజాశక్తి-చేబ్రోలు

మండలంలో పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యను అందించే ఉద్దేశంతో ప్రెసిడెన్సి పాఠశాల స్థాపించినట్లు డైరెక్టర్ బన్ బాబు వాసిరెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల సందర్భంగా ఆయన మాటాడుతూ 2024 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఈ ఏడాది కూడా ప్రెసిడెన్సీ హై స్కూల్ తమ విశిష్ట స్థానాన్ని నిలబెట్టుకుందని, ప్రత్యేకతను చాటుతూనే ఉంటుందని అన్నారు. పాఠశాల విద్యారినీవిద్యార్థులు ఈ ఏడాది పది పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించారని , 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఈ ఏడాది ఫలితాల్లో మండ లంలో ప్రథమ స్థానంలో షేక్ చాందిని అత్యధిక మార్కులు 590 సాధించిందని అన్నారు. ప్రథమ స్థానంతో పాటు మండల ద్వితీయ స్థానం 582 మార్కులు కూడా తమ విద్యార్థిని షేక్ ఆసిన్ సుహాన్ సాధించిందని తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 47 మంది పరీక్షలు రాయగా, వీరిలో 51 శాతం మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించిన వారు 24 మంది అని తెలిపారు. గురికపూడి మనస్విని 574 మార్కులు, సోమన గణసిరి 570 మార్కులు,రాపోలు సిద్ధార్థ 569 మార్కులు, వి.వెంకట తన్మి 562 మార్కులు,ఎం. వెన్నెల 555 మార్కులు సాధించినట్లు వివరించారు. వీరిలో ప్రత్యేకంగా మ్యాథమెటిక్స్ సైన్స్ సబ్జెక్టులలో 100/100 మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందన్నారు. వెనుకబడిన విద్యార్థులను అభివృద్ధి చేసి మంచి ఫలితాలు సాధించటంలోనూ తమ పాఠశాల ముందు వరుసలో ఉంటుందని అన్నారు. విద్యార్థులను ఈ సందర్భంగా బన్ బాబు వాసిరెడ్డి, ప్రిన్సిపల్ ఆశాలతా వాసిరెడ్డి అభినందించారు.



పాఠశాల విద్యార్థులతో డైరెక్టర్ బన్ బాబు ప్రిన్సిపల్ ఆశాలత



హోమ్ ఓటింగ్ చేయించుకునేందుకు తరలి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

హోమ్ ఓటింగ్ ప్రారంభం

రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, వికలాంగ ఓటర్లకు ఇంటి వద్దనే (హోమ్ ఓటింగ్) ఓటు హక్కు ప్రక్రియ శుక్రవారం ప్రారంభించారు. హోం ఓటింగ్ కోసం నియోజకవర్గ పరిధిలో 13 టీములు, ఎన్నికల సిబ్బంది తరలి వెళ్లినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ఒ సూర్యనారాయణ సింగ్, చేబ్రోలు, పెదకాకాని తహశీల్దార్లు రమాదేవి, రత్నం, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

ఏడుగురు వాలంటీర్ల స్వచ్ఛంద రాజీనామా

ప్రజాశక్తి-చేబ్రోలు



మండలంలోని వడ్లమూడి గ్రామం సచివాలయం - 2 పరిధిలో ఏడుగురు వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. వీరు రాజీనామా పత్రాలను చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అందజేసినట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమాదేవి తెలిపారు. వడ్లమూడి సచివాలయం -2 కి సంబంధించిన వాలంటీర్లు తలకాల సుబ్బారావు, యార్లగడ్డ మహేష్, మార్పు కిరణ్ , వి.ఉషా, డి.భ్రమరాంబ,యు.అరుణ, ఎం.రాజేశ్వరి, చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం తమ రాజీనామా లేఖలు అందజేశారు. ఈ సందర్భంగా రాజీనామాపత్రాలు సమర్పించిన వారు మాట్లాడుతూ వాలంటీర్ గా పని చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. గత రెండు నెల లుగా ఎన్నికల నియమావళిలో భాగంగా తమ సేవలను నిలుపుదల చేశారని, ప్రభుత్వం ఇచ్చిన సిమ్ కార్డులు, ఫోన్లను అధికారులు తమ వద్ద నుండి తీసుకున్నట్లు చెప్పారు. వాలంటీర్‌గా ప్రజలకి సేవచేసే అవకాశం తమకు కలగజేసిన సిఎం జగన్ మోహన్‌రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



పొన్నెకల్లులో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తాడికొండ

కూటమి ప్రభు త్వం ఏర్పాటు చేయడం ఖాయమని మాజీ ఎంపిపి షేక్ రిజ్వానా అన్నారు. శుక్రవారం పొన్నెకల్లులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో తెనాలి శ్రావణ్‌కుమార్,గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ కి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని,మైనార్టీ కార్యదర్శి రఫీ,మోయుద్దిన్ జానీ బాషా,బర్కత్ అలీ, నిడుముక్కల బాషా పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న యంపరాల సుమంత్‌కు అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. సుమంత్ 'పర్ఫార్మెన్స్ ఎన్‌హ్యాన్స్‌మెంట్ ఆఫ్ డబుల్ ఫెడ్ ఇండక్షన్ జనరేటర్ బేస్డ్ విండ్ ఎనర్జీ కన్వర్షన్ సిస్టమ్ బై ఆప్టిమల్ డిజైన్ ఆఫ్ ఎఫ్‌ఒపిఐడి కంట్రోలర్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆయనకు అన్నామలై విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఎల్.లక్ష్మీ నరసింహన్, ఆర్‌విఆర్ అండ్ కళాశాలకు చెందిన డాక్టర్ జి.సాంబశివరావు గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాలలో పిహెచ్‌డి కలిగిన స్టాఫ్ మొత్తం 145 మంది ఉన్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. సుమంత్‌కు కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

తెనాలిలో నీట్‌కు రెండు పరీక్షా కేంద్రాలు

వివరాలు వెల్లడించిన సిటి కో-ఆర్డినేటర్ టివి సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 5న నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటి ఎంట్రన్స్ టెస్ట్(నీట్)కు పట్టణంలో రెండు పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు నీట్ సిటి కోఆర్డినేటర్, వెస్ట్‌బెర్రీ స్కూల్ ప్రిన్సిపల్ టివి సుబ్రహ్మణ్యం చెప్పారు. బుర్రిపాలెం రోడ్డులోని పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వెస్ట్‌బెర్రీ స్కూల్‌తో పాటు, వివేక సెంట్రల్ స్కూల్ కేంద్రాలను 337 మంది విద్యార్థులకు పరీక్ష కేంద్రంగా కేటాయించినట్లు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకూ పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. ఒకటిన్నర తరువాత నిముషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 వరకు జరుగుతుందన్నారు. కేంద్రాల వద్ద సిపి కెమేరాలు, రిసిస్ట్రేషన్ బృందం పర్యవేక్షణలో విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. విద్యార్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఒరిజినల్ గుర్తింపు కార్డుతో హాజరుకావాలన్నారు. ట్రాన్స్పరెంట్ వాటర్ బాటిల్ మాత్రమే అనుమతిస్తారన్నారు. పెన్ పరీక్ష కేంద్రంలో అందిస్తారని, విద్యార్థులు సాధారణ దుస్తులు మాత్రమే ధరించాలని, మందపాటి దుస్తులు కాని, పెద్ద పెద్ద గుండీలు, మెటల్ బటన్స్ ఉన్నవి కాని, ఆభరణాలనుకాని అనుమతించరన్నారు. వాచీలు, మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. విద్యార్థులు ముందు రోజే పరీక్ష కేంద్రాన్ని పరిశీలించుకోవాలని, అది సకాలంలో పరీక్ష కేంద్రానికి నేరుగా చేరేందుకు దోహదపడుతుందన్నారు. పరీక్ష సజావుగా సాగేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

టెన్త్ నూతన పాఠ్యపుస్తకాలపై 19న శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్య ంలో పదో తరగతి నూతన పాఠ్యపుస్తకాలపై నిష్ణాతులైన ఉపాధ్యా యులతో మే 19వ తేదీన లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ సోషల్ స్టడీస్, ఇంగ్లీషు సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దీనిలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనవచ్చున్నారు. పాల్గొనే ఉపాధ్యాయులు వారి పేరు, పాఠశాలపైరు, సబ్జెక్ట్, ఫోన్ నంబరు వివరాలు 8309965083, 9948015701, 9703579996 నంబర్లకు వాట్సాప్ ద్వారా వివరాలు తెపాలని కోరారు. కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, ఫణికుమార్, చావా శ్రీనివాస్, జి.వెంకటరావు, ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో జూపూడి రంగరాజు, తదితరులు

హిందూ పార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంజక్టబుల్ తయారీ సంస్థ గ్లాండ్ ఫార్మా ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ ఎస్యూరెన్సు ట్రైనీ ఎగ్జిక్యూటివ్‌ల ఉద్యోగాలకు నిర్వహించిన పూల్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్‌లో తమ కళాశాల నుంచి 30 మంది బి.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. వీరందరూ సంస్థ హెచ్.ఆర్ జనరల్ మేనేజర్ కె.శాంతికిరణ్ నేతృత్వంలో నిర్వహించిన రాత పరీక్ష, ఇంటర్వ్యూలో 90 మంది పాల్గొంటే వారిలో 30 మంది విద్యార్థులు రూ.2.1 లక్షల వార్షిక వేతనం, ఇతర అలవెన్సులు అందుకుంటారన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావు, గ్లాండ్ ఫార్మ సంస్థ యాజమాన్యం హెచ్‌ఆర్ బందానికి తమ అభినందనలు తెలియచేస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో జంగాల ప్రచారం



ప్రజాశక్తి-గుంటూరు

ఇండియా వేదిక తరపున గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ శుక్రవారం స్థానిక బిఆర్ స్టేడియం నుండి హిందూ కాలేజి సెంటర్ మీదుగా పట్నం బజారు, పాతబస్టాండ్ సెంటర్ వరకూ ప్రచారం నిర్వహించారు.అలాగే స్థానిక మోతిలాల్ నగర్ ప్రాంతంలో సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, నాయకులు అరుణ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులపై సర్కారుకు హక్కుండదు

ఎన్నికల ప్రచారంలో పెమ్మసాని



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజల ఆస్తులపై సర్కారుకు హక్కుఉండదని , పాసు పుస్తకాలపై జగన్ ఫోటో వేయడం తగదని గుంటూరు టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ చెప్పారు. న్నికల ప్రచారంలో భాగంగా ప్రతిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలంలో నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బి. రామాంజనేయులుతో కలిసి పెమ్మసాని శుక్రవారం పర్యటించారు. 16 గ్రామాల్లో ఇరువురు నాయకులు ప్రచారం నిర్వహిం చారు. పర్యటన నిర్వహించిన ప్రతి గ్రామంలోని మహిళలు, వద్ధులు పెమ్మసాని, రామాంజనేయులుకు స్వాగతం పలికారు. గ్రామ గ్రామాన భారీ గజమాలతో ఆహ్వానం పలుకుతూ సత్కరించారు. పరిటాల లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం అమలు చేయబోతున్న ల్యాండ్ యాక్టింగ్ చట్టం ప్రకారం త్వరలో ప్రజల భూములన్నీ తనవే అని జగన్ లాక్కున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. మునిగిపోయే పడవలాంటి వైసిపికి వేసే ఓటు వేస్తే మురిగిపోతుందన్నారు.

కాపులతో పెమ్మసాని భేటి

గుంటూరులో జరిగిన కాపుల ఆత్మీయ సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, చిరంజీవి, కుటుంబ విషయాలపై కొన్ని మీడియా సంస్థలు అసత్య ప్రచారాలు చేయడం చూస్తే చాలా బాధాకరం అన్నారు. పవన్ కళ్యాణ్ నీతికి,నిజాయితీకి నిదర్శనం ఆయనకు స్వార్థం లేదు, ఆపదలోవున్నవారిని ఆదుకోవడం పవన్ నైజం అన్నారు. సమాజంలో అందరిని సమభావంతో చూడటం నా నైజంఅందుకోసమే నేను రాజకీయాలలోకి వచ్చానని తెలిపారు. విడుదల రజని చిలకలూరిపేట నుంచి ఇక్కడకు వచ్చి పోటీ చేస్తుందంటే అక్కడ చేసిన అవినీతిని బయటకు పొక్కకుండా ఉండటానికి ఇక్కడకు వచ్చారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ,మంత్రిగా విడుదల రజని చేసిన అక్రమాలు, అకత్యాలు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వంగవీటి రాధాకష్ణ మాట్లాడుతూ బటన్ నొక్కి జగన్మోహన్ రెడ్డి అలసిపోయారని ఈనెల 13న ప్రజలంతా బటన్ నొక్కి జగన్ రెడ్డిని వెనక్కు పంపిద్దాం అన్నారు. కులాన్ని స్వార్థం కోసం వాడుకుని పదవులు పొందడం తాత్కాలికం అన్నారు. వంగవీటి రంగా మాత్రం ప్రజల కోసం నిలబడటం వల్లే ప్రజల గుండెల్లో ఉన్నారని అన్నారు. ఓట్లు చీలకూడదని పవన్ తక్కువ సీట్లు తీసుకున్నారని తెలిపారు.

చంద్రబాబు చీకటి పాలనను మర్చిపోలేదు

టిడిపి, జనసేన, బిజెపి నుంచి వైసిపిలో భారీగా చేరికలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబు చీకటి పరిపాలన ప్రజలకు ఇంకా మర్చిపోలేదని పశ్చిమ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి విడదల రజినీ అన్నారు. స్థానిక శ్యామలానగర్‌లోని మంత్రి విడదల రజిని నివాసంలో శుక్రవారం సాయంత్రం 800 మందికిపైగా టిడిపి, జనసేన, బిజెపి నుంచి విడదల రజని సమక్షంలో వైసిపిలో చేరారు. చంద్రబాబుకు మొదటి నుంచి పేదలంటే ఇష్టం ఉండదన్నారు. ఎప్పుడూ కార్పొరేట్లకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు, ఆయన అనుచరులు ఫిర్యాదు చేయడం వల్లే పింఛను దారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పుడు వద్ధులు బ్యాంకులకు వెళ్లి పింఛన్లు తీసుకోవాల్సి వస్తోందన్నారు. బ్యాంకు ఖాతాలు లేనివారికి అసలు పింఛన్లే రాని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బ్యాంకుల వద్ద పింఛన్ డబ్బులు కోసం పడిగాపులు కాస్తూ నేలరాతున్న వద్ధుల జీవితాలకు ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. వద్ధుల మరణాలకు చంద్రబాబు నాయుడే బాధ్యత వహించాలన్నారు. ఆయన అధికారంలోకి వస్తే మొత్తం సచివాలయ వ్యవస్థనే తీసేసే కుట్రలో ఇది భాగమని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్లను ఉంచరని, ఆయన సొంత మనుషులను రూ.10 వేలు జీతం ఇచ్చి పెట్టుకుంటారని తెలిపారు. బిజెపి నాయకులు దుంపా కరుణశ్రీ ఆధ్వర్యంలో 100 మంది బిజెపి, వైసిపిలో చేరారు. 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ ఆధ్వర్యంలో అడపా బజారు, ఆర్.అగ్రహారం ప్రాంతాలకు చెందిన 25 మంది, 29 వ డివిజన్‌లో కార్పొరేటర్ రోషన్ ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. నరసరావుపేట అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు గులాం రసూల్ ఆధ్వర్యంలో జనసేన నుంచి 500 మంది, రెల్లీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యం, జనసేన పార్టీ రెల్లీస్ విభాగం గుంటూరు నగర మహిళా అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో 500 మందికి పైగా జనసేన కార్యకర్తలు వైసిపిలో చేరారు. 33వ డివిజన్ కార్పొరేటర్ గోపివాసు ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని పలు ప్రాంతాల నుంచి 200 మంది జనసేన నుంచి వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, పార్టీకి చెందిన పలువురునాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న విడదల రజిని

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

ముమ్మరంగా నూరి ఫాతిమా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి నుంచి పోటీ చేస్తున్న గుంటూరు తూర్పు అభ్యర్థి నూరిఫాతిమా శుక్రవారం పలుప్రాంతాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2వ డివిజన్ ధనమ్మ హోటల్ సెంటర్ వద్ద స్థానిక కార్పొరేటర్ మర్రి అంజలీ సత్యంతో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. నూరిఫాతిమా మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపిగా కిలారి రోశయ్యను గెలిపించాలన్నారు. వైసిపి నేతలు యర్రం రామకృష్ణారెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి, సుజాత ,లక్ష్మి , మేరీ , పల్లా శ్రీనివాస్ , సులేమాన్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక 57వ డివిజన్ మెయిన్ రోడ్డు వద్ద ఉన్న వాసవి క్లాత్ మార్కెట్ కాంప్లెక్స్‌లో స్థానిక కార్పొరేటర్ పఠాన్ రిహానతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. వ్యాపారస్తులపై ఎటువంటి వేధింపులు ఉండవన్నారు. సిఎం జగన్ అమలుచేసిన సంక్షేమ పథకాల్లో ప్రజల్లో గెలుగోలు శక్తిపెరిగి వ్యాపారాలు అభివృద్ధి చెందాయన్నారు. వైష్ణవి క్లోత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసుదేవరావు సెక్రెటరీ పి.ఎస్.ఆర్.గుప్తా, రామారావు, నవీన్ కుమార్ , గంగా యాదవ్, మాజేటి మహేష్, రమేష్, కొత్త వేంకటేశ్వరరావ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు అతవుల్లా ఖాన్ ఆధ్వర్యంలో బి.ఆర్.స్టేడియం వద్ద ఎమ్మెల్యే ముస్తాఫా కార్యాలయం వద్ద 8 వ డివిజాన్ చెందిన సుమారు 200మంది యువత వైసిపిలో చేరారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, మరో రెండు వారాల్లో జరిగే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం గెలుపే దిశగా పనిచేయాలని ఆమె పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. పఠాన్ అతవుల్లా ఖాన్. షేక్ షబ్బీర్ షేక్ హుమాయూన్ షేక్ సికిందర్. షేక్ దావత్ షేక్ జున్ను షేక్ సలాం షేక్ ఖలీల్. షేక్ రఫీ. షేక్ ఇషాక్. షేక్ ఖయ్యూం. షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న నూరిఫాతిమా